# భారత్ గౌరవ్ ' అయోధ్య - కాశీ : పుణ్య క్షేత్ర యాత్ర '

## టూరిస్ట్ రైలు సికింద్రాబాద్ నుండి ప్రారంభం

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించింది.





హైదరాబాద్, డిసెంబర్11వుదయం (ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఈ రైలులో ప్రయాణించే రైలు యాత్రికులైన 77 సంవత్సరాల వయస్సు గల డాక్టర్ టి. విట్టల్ రెడ్డి మరియు 68 సంవత్సరాల వయస్సు గల శ్రీమతి టి.కుసుమ గార్లచే భారత్ గౌరవ్ రైలు ప్రయాణాన్ని ఇండియన్ రైల్వేస్ క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ పి . రాజ్ కుమార్ గారి సమక్షంలో జెండా ఊపి ప్రారంభించబడింది. అయోధ్య - కాశీ : పుణ్య క్షేత్ర యాత్ర భారత్ గౌరవ్ రైలు పర్యటన వ్యవధిలో గయ, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగ్‌రాజ్‌లోని దివ్య/తీర్థ స్థలాలను దర్శింపజేస్తుంది. డిసెంబర్ 11 నుండి 20 వరకు 9 రాత్రులు / 10 రోజులు సాగే ఈ దివ్య దక్షిణ్ యాత్ర తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రైలు ప్రయాణీకులందరికీ రామజన్మభూమి ( అయోధ్య ) మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన (కాశీ విశ్వనాథ్ ఆలయం) సందర్శించడానికి మరియు ఆధ్యాత్మిక జ్ఞానోదయం కోసం లేదా గయలో పిండ్ ప్రధానం (తమ పూర్వీకులకు నివాళులు అర్పించడం) చేయడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది సికింద్రాబాద్‌తో పాటు, తెలంగాణలోని భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ , వైజాగ్ (పెందుర్తి), విజయనగరంలో మార్గ మధ్యంలో ఇరువైపులా ప్రయాణికుల కోసం రైలు ఎక్కేందుకు / దిగేందుకు సౌకర్యం కల్పించబడింది. దక్షిణ మధ్య రైల్వే నుండి నడుపబడుతున్న భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలుకు ప్రయాణికుల నుండి మంచి స్పందన లభించడం పట్ల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ సంతోషం వ్యక్తం చేశారు. భారత్ గౌరవ్ రైళ్లు దేశంలో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయని సాంస్కృతికంగా ప్రముఖమైన, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశాన్ని వినియోగించుకోవాలని రైలు వినియోగదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ టూర్ ప్యాకేజీ కాకుండా,ఐ.ఆర్. సి.టి.సి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే "మహా కుంభ పుణ్య క్షేత్ర యాత్ర" భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు అనే మరో కొత్త పర్యాటక ప్యాకేజీని ప్రకటించింది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్‌లోని ప్రసిద్ధ త్రివేణి సంగమాన్నిబీ వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కాశీ విశాలాక్షి మరియు అన్నపూర్ణా దేవి, అయోధ్యలోని శ్రీరామ జన్మ భూమి, హనుమాన్ గర్హి దేవాలయాలను సందర్శించే అవకాశాన్నికల్పిస్తుంది. తెలంగాణలోని భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, వైజాగ్ (పెందుర్తి), విజయనగరం వంటి ముఖ్యమైన స్టేషన్లలో మార్గ మధ్యంలో ఇరువైపులా ప్రయాణికుల కోసం రైలు ఎక్కేందుకు /దిగేందుకు సౌకర్యం కల్పించబడింది. ఈ యాత్ర మొత్తం 7 రాత్రులు/8 రోజుల వ్యవధిలో సాగుతుంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు మరియు రోడ్డు రవాణాతో సహా), వసతి సౌకర్యం, క్యాటరింగ్ ఏర్పాట్లు (ఉదయం టీ, అల్పాహారం, లంచ్ మరియు డిన్నర్ - ఆన్-బోర్డు మరియు ఆఫ్-బోర్డ్ రెండూ), ప్రయాణం అంతటా వృత్తిపరమైన మరియు స్నేహపూర్వక టూర్ ఎస్కార్ట్‌ల సేవలు, రైలులో భద్రత (సిసిటీవి కెమెరాలు అన్ని కోచ్‌లలో అమర్చబడ్డాయి) పబ్లిక్ అనౌన్స్మెంట్ సౌకర్యం మరియు ప్రయాణ భీమా సౌకర్యాలు కల్పించబడ్డాయి. బుకింగ్‌లు తెరవబడ్డాయి మరియు ఆసక్తిగల ప్రయాణీకులు ఐ.ఆర్.సి.టి.సి వెబ్‌సైట్ http://www.irctctourism.com ను సందర్శించవచ్చు: లేదా క్రింది నంబర్‌లను సంప్రదించడం ద్వారా కౌంటర్ బుకింగ్‌లను సంప్రదించవచ్చు: సికింద్రాబాద్ : 040-27702407, 9701360701, 9281495845, 9281495843, 8287932228, 9281030740, 928103074, 99281030711 & 9281030712

' మహా కుంభ పుణ్య క్షేత్ర యాత్ర "- భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు

పర్యటన వివరాలు ప్రయాగ్రాజ్ : త్రివేణి సంగం

వారణాసి : కాశీ విశ్వనాథ దేవాలయం, కాశీ విశాలాక్షి మరియు అన్నపూర్ణా దేవి

అయోధ్య : శ్రీరామ జన్మ భూమి , హనుమాన్ గర్హి

పర్యటన తేదీ 19.01.2025న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి

వ్యవధి 07 రాత్రులు/08 రోజులు 19.01.2025 నుండి 26.01.2025 వరకు

బోర్డింగ్ / డి బోర్డింగ్ స్టేషన్లు భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ వైజాగ్ (పెందుర్తి), విజయనగరం

ఒక్కొక్కరికి ధర

(జి. ఎస్. టి తో సహా) ఎకానమీ కేటగిరీ (స్లీపర్): రూ . 22,635/-

ప్రామాణిక వర్గం (3 ఏసీ): రూ . 31,145/-

కంఫర్ట్ కేటగిరీ (2 ఏసీ): రూ . 38,195/-

**గమనిక:** ప్రయాగ్‌రాజ్‌లో అన్ని కేటగిరీలలో క్వాడ్ షేరింగ్ ప్రాతిపదికన (ఒకే టెంట్లో 04 మంది వ్యక్తులు ) కుంభ్ ప్రాంతంలో లేదా సమీపంలోని టెంట్‌లలో వసతి కల్పించబడుతుంది. ప్రయాగ్‌రాజ్‌లో బస ఏర్పాటు కుంభం టెంట్ల లభ్యతకు లోబడి ఉంటుంది. టెంట్లు అందుబాటులో లేని పక్షంలో, ప్రయాగ్‌రాజ్ కుంభ సందర్శన వారణాసి నుండి రోజు విహారయాత్రగా ఏర్పాటు చేయబడవచ్చు.

## తెలంగాణలో క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధిగా పనిచేస్తాను

### -ఒలింపిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్



హైదరాబాద్, డిసెంబర్11 వుదయం (ప్రతినిధి): తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ బలోపేతానికి అవిశ్రాంత కృషి చేస్తానని కొండా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా శేర్లింగంపల్లి నియోజకవర్గలోని చందానగర్ కు చెందిన కొండా విజయ్ కుమార్ విజయం సాధించారు. బుధవారం ఎల్బీ స్టేడియం లో నిర్వహించిన ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలలో మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానెల్ లో సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, నైపుణ్యం గల యువతీ యువకుల ను గుర్తించి ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. రానున్న కాలంలో ఒలింపిక్స్ లో తెలంగాణ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని అందుకునే విధంగా తన వంతు కృషి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కొండా విజయ్ కుమార్ ను అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ రావు పటేల్



ముధోల్, డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి)తానుర్ మండలంలోని దౌలతబాద్ గ్రామానికి చెందిన మహాజన్ సిందే, అదేవిధంగా సంగీత వన్నెకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఇందులో బీజేపీ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## విలేకరుల పై దాడి చేసిన మోహన్ బాబుని కఠినంగా శిక్షించాలి

### -టీయూడబ్ల్యూజే (ఐ జె యూ ) వలిగొండ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి



వలిగొండ డిసెంబర్11(వుదయం ప్రతినిధి): విలేకరుల పై దాడులను ఖండిస్తున్నామని... కవరేజ్ కోసం వెళ్ళిన మీడియాపై దాడి చేయడం సినిమా హీరో మోహన్ బాబు దురహంకారానికి నిదర్శనమని టీయూడబ్ల్యూజే (ఐ జె యూ ) వలిగొండ మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులపై దాడుల పట్ల బుధవారం వలిగొండ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐ జె యూ ) ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయడం అమానుషమన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసే వారిపై కఠిన చట్టాలు అమలుచేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి బొడిగె మధుబాబు,కోశాధికారి పల్సం బాలరాజు గౌడ్,పల్సం మైసయ్య గౌడ్,బాలగోని సంతోష్, బాలగోని మధు, దంతూరి గోపి, మిరియాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు



ముధోల్, డిసెంబర్11 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండలంలోని ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో కబడ్డీ జట్టు బాలుర విభాగంలో తారోడా తాండ మొదటి స్థానంలో, రెండవ స్థానంలో విట్టోలి తాండ పాఠశాల విద్యార్థులు నిలిచారు. అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి స్థానంలో అష్ట, రెండవ స్థానంలో ముధోల్ నిలిచింది. వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో మొదటి స్థానంలో ఎడ్ బీడ్, రెండవ స్థానంలో ముధోల్ నిలిచింది. బాలికల విభాగంలో విట్టోలి తాండ, రెండవ స్థానంలో ముధోల్ నిలిచింది. ఖో- ఖో బాలుర విభాగంలో అష్ట, రెండవ స్థానంలో విట్టోలి తాండ, బాలికల విభాగంలో మొదటి స్థానంలో అష్ట, రెండవ స్థానంలో ఎడ్బిడ్ పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. విజేతలుగా నిలిచిన జట్లకు ముధోల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ శివకుమార్, విద్యా అధికారి రమణ రెడ్డి మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల పరిష్కారానికి, బాధితుల కు అండగా నిలవడానికి కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### - సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహం



హైదరాబాద్, డిసెంబర్11వుదయం (ప్రతినిధి): తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ బలోపేతానికి అవిశ్రాంత కృషి చేస్తానని కొండా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా శేర్లింగంపల్లి నియోజకవర్గలోని చందానగర్ కు చెందిన కొండా విజయ్ కుమార్ విజయం సాధించారు. బుధవారం ఎల్బీ స్టేడియం లో నిర్వహించిన ఒలింపిక్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలలో మాజీ పార్లమెంట్ సభ్యుడు జితేందర్ రెడ్డి ప్యానెల్ లో సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, నైపుణ్యం గల యువతీ యువకుల ను గుర్తించి ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. రానున్న కాలంలో ఒలింపిక్స్ లో తెలంగాణ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని అందుకునే విధంగా తన వంతు కృషి ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు కొండా విజయ్ కుమార్ ను అభినందించారు.

## ఊబకాయానికి స్వస్తి పలకండి

**- బారియాట్రిక్ శస్త్రచికిత్సతో ఉపశమనం**

**- అమికస్ స్పెషాలిటీ క్లినిక్ సీనియర్ లాపరోస్కోపిక్, బారియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణు గోపాల్ పరీక్**



హైదరాబాద్, డిసెంబర్ 9, 2024: ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన అనారోగ్య సమస్యగా ఊబకాయం మారిందని అమికస్ స్పెషాలిటీ క్లినిక్ (హైదరాబాద్) సీనియర్ లావరోస్కోపిక్, బారియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేణు గోపాల్ పరీక్ తెలిపారు. అధిక బరువు (ఒబెసిటీ) అనేది శరీరంలో అధిక కొవ్వు కారణంగా కలిగే పరిస్థితి అన్నారు. ఇది కేవలం దేహ సౌందర్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, గుండె, మధుమేహం, అధిక రక్తపోటు, కొన్ని రకాల కాన్సర్ ప్రమాదాన్ని పెంచనుందని తెలిపారు. ఒబెసిటీకి కారణాలు బహుముఖంగా ఉన్నాయన్నారు. జన్యుపరమైన అంశాలు, సరైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం కారణాలుగా చెప్పవచ్చన్నారు. మానసిక ఒత్తిడి, భావోద్వేగాల కారణంగా వచ్చే ఆహారపు అలవాట్లు, హార్మోన్ల అసమతుల్యతలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆహారం, వ్యాయామం, ప్రవర్తనలో మార్పులు కొంతమందికి ప్రభావవంతంగా ఉంటాయన్నారు. తీవ్రమైన స్థూలకాయంతో ఉన్న వారికి ఇవేమీ సరిపోవన్నారు. అప్పుడు బారియాట్రిక్ శస్త్రచికిత్స ఒక పరిష్కారంగా చెప్పవచ్చన్నారు. బారియాట్రిక్ శస్త్రచికిత్సతో జీర్ణక్రియ వ్యవస్థను మార్చి, ఆహారం తీసుకునే పరిమాణాన్ని తగ్గిస్తారని తెలిపారు. ఇది బరువు తగ్గడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ విధానం వల్ల టైప్ 2 మధుమేహం వంటి స్థూలకాయానికి సంబంధించిన అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. బారియాట్రిక్ శస్త్రచికిత్స ప్రయోజనాల్లో ప్రధానంగా టైప్ 2 మధుమేహంపై దీని ప్రభావం అన్నారు. బరువు తగ్గక ముందే.. శస్త్రచికిత్స తర్వాత కొన్ని రోజులు లేదా వారాల్లోనే మధుమేహం రిమిషన్ జరగడం అనేక అధ్యయనాల్లో తేలిందని తెలిపారు. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే మెటబాలిక్ మార్పుల కారణంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్స కేవలం బరువు తగ్గించడమే కాకుండా జీవనశైలిని పూర్తిగా మారుస్తుందన్నారు. రోగులు జీవన నాణ్యత, మానసిక ఆరోగ్యంలో మెరుగుదల ఉంటుందన్నారు. రక్తపోటు, నిద్ర సమస్యలు, మోకాళ్ల నొప్పులు వంటి వ్యాధులు తగ్గడంతో దీర్ఘకాలిక ఆరోగ్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఇది వ్యక్తులకు చురుకైన, ఆరోగ్యవంతమైన జీవనశైలికి అవకాశం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఒక రోగి అనుభవాన్ని చెప్పాలనుకుంటున్నారు. ఎందుకంటే, నా సలహాతో ఆయన జీవితం మారిందన్నారు. ఇప్పుడు ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్న ఆయన గురించి.. 'ఆయన వయస్సు 64 సంవత్సరాలు, అనేక సంవత్సరాలుగా ఊబకాయం, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.

ఆహార నియమాలు, మందులతో చేసిన అనేక ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు. దీంతో బరువు తగ్గలేకపోయారు. నా సలహాతో ఆయన స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఇప్పుడు ఆయన 50 కిలోలు బరువు తగ్గి, అనుబంధ వ్యాధుల నుంచి విముక్తి పొందారు' అని తెలిపారు. జీవనానికి రెండో అవకాశం వచ్చినందుకు రోగి ఎంతో సంతోష పడ్డారన్నారు. ఊబకాయం, అనారోగ్య సమస్యలు జీవితాన్ని ప్రభావితం చేస్తుంటే, దీర్ఘకాలిక పరిష్కారాన్ని పరిశీలించడానికి ఇది సరైన సమయం అన్నారు. అర్హత కలిగిన బారియాట్రిక్ శస్త్రచికిత్స నిపుణులను సంప్రదించి శస్త్రచికిత్స విషయంపై చర్చించాలన్నారు. ఊబకాయం నుంచి విముక్తి పొందడం అంటే కేవలం ఎక్కువ కాలం జీవించడమే కాదని, మంచి జీవితం గడపడం కూడా అన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీఓ

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 11(ఎ.ఎం.ఎస్): చందూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంపీడీఓ నీలావతి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని అన్నారు. ఆహారం వండే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నీలావతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం

ఆర్మూర్, డిసెంబర్ 11(ఎ.ఎం.ఎస్): నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి బీజేపీ సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ బుధవారం 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్నాపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం, వంటగది, స్టోర్ రూమ్, డార్మెటరీ రూములు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముకాముఖి అయ్యారు. డైనింగ్ హాల్ లో నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంటును వెంటనే మరమ్మత్తులు చేపించి వినియోగంలోకి తేవాలని ప్రదానోపాధ్యాయుడిని ఆదేశించారు. విద్యార్థుల స్నానాలకు వేడినీటి కోసం సోలార్ వాటర్ హీటర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డైనింగ్ హాలు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు డిజిటల్ బోధన ద్వారా జరుగుతున్న హిందీ పాఠాన్ని పరిశీలించారు. అర్థం అవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్లు పరిశీలించి, విద్యార్థులు కంప్యూటర్ లో ఏవేమి నేర్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితమే కంప్యూటర్ ఉపాధ్యాయులు విధుల్లో చేరారని చెప్పగా మంచి పరిజ్ఞానం సాధించాలని కంప్యూటర్ విద్యార్థుల భవిష్యత్తు కు అత్యంత ముఖ్యమని సూచించారు. అనంతరం 10 పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఫిజిక్స్ పాఠాన్ని విద్యార్థులతో చదివించి అభినందించారు. గ్రంథాలయానికి తాళం వేసి ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ఓపెన్ చేయాలని, ప్రతి రోజు విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వెళ్ళాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిశుభ్రత పాటించాలనీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వార్డెన్ ను ఆదేశించారు.

ఎంతమంది విద్యార్థులు, సిబ్బంది ఉన్నారని హెచ్ ఎం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 190 మంది విద్యార్థులు, 13 మంది సిబ్బంది ఉన్నారని హెచ్ ఎం తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు రాజరత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేదాలు,పురాణాలు, ఉపనిషత్తుల సారాంశమే భగవద్గీత..

- మానవ మనుగడకు భగవద్గీత తోడ్పాటు
- వైభవంగా రామాలయంలో గీతా జయంతి వేడుకలు
- వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు బిల్లకంటి బాలస్వామి.




చతుర్వేదలు,పురాణాలు, ఇతిహాసాలు,ఉపనిషత్తులు సారాంశమే క్లుప్తంగా శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడు కి ఎర జూపి కలియుగంలో మానవులు సంసార బంధం నుండి తరించడానికి ఉపదేశించిన మార్గమే భగవద్గీత అని వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు బిల్లకంటి బాలస్వామి అన్నారు.

బుధవారం నాడు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోనిర్వహించిన గీతా జయంతి వేడుకలలో వికాస తరంగిణి జిల్లా కమిటీ కార్యదర్శి గుజ్జరి నిరంజన్ మాట్లాడుతూ భగవద్గీతలో 18 అధ్యాయాలు,701 శ్లోకాలతో నిర్మితమై ఉన్నదని,మానవ మనుగడకు గీతయే పరమావధిని అన్నారు. జీవాత్మ పరమాత్మ ఏకంతో మనసు నిండి ఉంటుందని,నిష్కామ కర్మలకు లోబడి ఉండాలని అన్నారు. భగవద్గీత 18 అధ్యాయాలలో జ్ఞాన యోగం,కర్మయోగం,భక్తియోగం ప్రతి ఒక్కటి 6 అధ్యాయాలుగా ఉంటాయన్నారు.

అపజయాలు ,విరికితనం, చింతన,నిరాశ,దుఃఖాలు పారదోలుటకు భగవాన్ నామస్మరణ ఒకటే మార్గమని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి భగవద్గీత పారాయణ కమిటీ సభ్యులు రఘునందన్ గౌడ్ ,రామారావు , సోన్నతి రామ్మోహన్ బాల స్వామి, బి.రాములు,పూరిచంద్రమౌళి ,శ్రీనువాసులు ,కుమార,మిడుదొడి శివశంకర్,కన్నెమ్మ,గీత,చంద్రకాంత్ ,ఆకారపు శంకరయ్య ,బి. వేణుగోపాల్,ఏ.రవీందర్ ,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోహన్ బాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నడిగడ్డ జర్నలిస్ట్ సేవాసమితి అధ్యక్షుడు టి. వీరన్న



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): మంగళవారం సినీనటుడు మోహన్ బాబు ఇంటి వద్ద వీడియో జర్నలిస్టులు, రిపోర్టర్ల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నడిగడ్డ జర్నలిస్ట్ సేవాసమితి అధ్యక్షులు టి.వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టి.వీరన్న మాట్లాడుతూ సమాజంలో పెద్ద మనుషులు లాగ చలామణి అవుతూ సినీ నటుడు మోహన్ బాబు మితిమీరి ప్రవర్తిస్తున్నారని అన్నారు. మోహన్ బాబు ఇంటి దగ్గర న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడి చేయడం మీకున్న అహంకారానికి, మీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. మీడియా ప్రతినిధులపై దాడి చేయడం మీకు సిగ్గు ఉండాలని, అసలు మీ కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వకపోతే మేము మీ ఇంటి వద్దకు ఎందుకు వస్తామని ఆలోచించాలన్నారు.

జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, సినీ నటుడు మోహన్ బాబు వెంటనే జర్నలిస్టుల కు బహిరంగ క్షమాపణ చెప్పాలనారు. పోలీసుల సమక్షంలో మీడియాపై దాడి జరగడం జర్నలిస్టుల భద్రతకు భరోసా లేదని మరోసారి రుజువు అయిందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అయున అన్నారు. ఈ కార్యక్రమంలో బి.కె.సురేష్, ఎల్. తులసిరామ్, రమేష్ బాబు, అమరేష్,సతీష్ కుమార్, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): బుధవారం నుండి ఇందిరమ్మ ఇండ్ల సర్వే అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగిందని ఎమ్పిడిఓ వెంకటయ్య తెలిపారు. ఈ సర్వేను అందరూ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితోపాటు అందరూ పాల్గొన్నటారని తెలిపారు. దాదాపుగా మన మండలంలో ప్రజా పాలనలో ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి 14330 మంది ఉన్నారు. ఈ సర్వేను ఈనెల 31వతేదీ లోగా పూర్తి చేయవలెనని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. సర్వేలో భాగంగా బుధవారం ఉప్పల గ్రామాన్ని సందర్శించి సర్వే ఏ విధంగా జరుగుతున్నది పరిశీలించడం జరిగినదని తెలిపారు.



# భారీ గేట్లను అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి/ తుర్కపల్లి : డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి) : తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ చౌరస్తాలో ప్రతిరోజు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఫోన్ చేయడంతో వెంటనే స్పందించి రెండు భారీ గేట్లను అందజేసినట్లు ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వేల్పుపల్లి, దత్తాయిపల్లి గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జేరిపోతుల చంద్రయ్య, గుంటి రాజు ,దేవరుప్పుల ప్రవీణ్ కుమార్, దేవరుప్పల శీను, వేల్పుపల్లి, దత్తాయపల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు

# పరమాల చిన్న తిరుపతి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన 7వ వార్డ్

## - కౌన్సిలర్ విష్ణు ప్రియా దౌలు



గద్వాల డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): గులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 33వ వార్డ్ మద్రాస్ పేటకు చెందిన బాల మహేష్ తండ్రి పరమాల చిన్న తిరుపతి అనారోగ్యం కారణంగా బుధవారం రోజు తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే 7వ వార్డ్ కౌన్సిలర్ విష్ణు ప్రియా దౌలు వారి గృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని అన్నారు.

# చల్లూరు లో బిజెపి బూత్ అధ్యక్షుల ఎన్నిక..



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య సమావేశం బుధవారం జరిగినది. ఈ సమావేశము లో బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 107 బూత్ అధ్యక్షులు గా గంగు.జలెందర్ రెడ్డి, 108 బూత్ అధ్యక్షులు గా ఉచ్చేంతల. రాజు స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు , ముఖ్య అధితి గా మండల అధ్యక్షులు దాచేపల్లి.రాజు హాజరై మాట్లాడుతు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపి చాలా గ్రామ పంచాయతీ లను గెలవడం కోసం కృషి చేయాలని , వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి కావాలని ఆశించారు. అందుకే ఇప్పటి నుండి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉపసర్పంచ్ లు బింగి. శ్రీనివాస్, బూర్గు.శేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు. భగవంత్ రెడ్డి పాలుగోన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పెంట. నాగరాజు, మహేశ్వరం. సిద్దులు, సుధాకర్ ,గణేష్, సామల.వినోద్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఉప్పల. కిరణ్, శాప.మల్లేశం, సార్ల. రాదాకృష్ణ, ఉచ్చేంతల. గణేష్, పెంట. భాస్కర్, వల్లకాటి. శ్రీను లు పాల్గొన్నారు.

# భువనగిరి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం ప్రత్యేక పూజలు...



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భువనగిరికి చెందిన శైవ క్షేత్ర వనిత శక్తి మహిళా బృందం బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి వడిబియ్యం సమర్పించి, గీతా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సామూహికంగా లలిత సహస్రనామార్చనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మహిళా బృందానికి వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

## - రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ .



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి: ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రాజాపేట కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను టిఆర్ఎస్ మండల పార్టీ ఖండించారు. బుధవారం వారు రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు తపాస్ పల్లి ద్వారా రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తపాస్పు పల్లి నుండి ఒక బొందుగులకు తప్ప రాజపేటలో ఏ గ్రామానికి నీళ్లు వచ్చే అవకాశం లేదని గంధ మల్ల కు పై భాగంలో ఉన్న గ్రామాలకు నీళ్లు రావడం కష్టమవుతుందని సర్వే చేపిస్తే సల్వాపూర్ దగ్గర 24 మీటర్ల ఎత్తు నీళ్లు ఎత్తిపోయాలని అది కష్టమైన పని అని గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సర్వే చేపించారని వివరించారు. ప్యాకేజ్ 15 మెయిన్ కెనాల్ కు ఒక ఓటి పెట్టించి తద్వారా 19 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటర్ కెనాల్ తవ్వించి కొండేరు చెరువు నుండి కుర్రారం చెరువు వరకు నీటిపారుదల చేయించి 12 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. సంవత్సరం గడుస్తున్న మిగిలిన కాల్వను పూర్తి చేయలేని అసమర్ధ కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు . 2017 లోనే దేవాదుల నుండి తపస్పల్లి ద్వారా బొందుగుల చెరువును ఏడుసార్లు నింపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ధన్నారు. కొత్తగా బొందుగులకు తపస్పల్లి ద్వారా నీరు విడుదల చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ బొందుగుల గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలను వాస్తవాలు ఏంటో తెలుసుకోవాలన్నారు . కాలువల కోసం తన సొంత డబ్బులు దాదాపు 50 లక్షల రూపాయలను ఖర్చు చేశామని చెప్తున్నా ఆలేరు శాసనసభ్యులు ఎక్కడ ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని మండల పార్టీ డిమాండ్ చేసింది. సంవత్సరంలో 350 కోట్లు ఖర్చు పెట్టానని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాజపేట మండలంలో ఎంత ఖర్చు పెట్టారో తెలియజేయాలని డిమాండ్ చేసారు. ఆలేరును 10 సంవత్సరాల కాలం పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని మరొకసారి విమర్శిస్తే గ్రామాల్లోని టిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ఎంపీపీ గోపగని యాదగిరి గౌడ్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మండల టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము పాండు మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ భోగ హరినాథ్ మాజీ సర్పంచులు బూరుగు నర్సిరెడ్డి రామిరెడ్డి జూకంటి బాలస్వామి గుర్రం సిద్ధిరాములు కలకుంట్ల కొమరయ్య యువజన నాయకులు వరిమడ్ల బాలకృష్ణ పిట్టల వెంకటేశం తండా వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి అద్దాలు పంపిణీ



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ వారి సహకారంతో చైతన్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 21వ తేదీన అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోజు ప్రజలకు ఉచితంగా కంటి వైద్యాన్ని నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇస్తామని తెలిపారు. అందులో భాగంగానే ప్రజలకు ఉచితంగా సుమారు 350 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ప్రతి వైద్య శిబిరంలో గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ తో కలిసి నడుస్తూ సేవలు అందింస్తున్న చైతన్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లుక్ జాన్ సన్, రత్నకర్, సుజిత్, జయన్న, భాస్కర్, మహేష్, సాలమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మంచి భవిష్యత్తు!

## - జడ్పీ సీఈఓ విద్యాలత



హనుమకొండ, డిసెంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉందని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. బుధవారం ఎలుకతుర్తి కార్మెల్ హైస్కూల్లో జరుగుతున్న సీఎం కప్ క్రీడల మండల స్థాయి పోటీల రెండో రోజు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ విద్యాలత మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. మంచి వాతావరణంలో మన స్థాయి పోటీ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. పోటీల చైర్మన్, ఎలుకతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతున్నామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే పోటీలు మొత్తం 20 క్రీడాంశంలో పోటీలు కం సెలక్షన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎలక తుత్తి మండలం ఎంఈఓ సిహెచ్ .సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయిలోని క్రీడాకారులను వెలుగులోకి తీసుకువెందుకు ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఖో ఖో మహిళ విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన ఎలక తుత్తి, దామర జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అబ్జర్వర్. పి. వెంకట్, కార్మెల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లేజిల్, పీడీలు, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, భోగి సుధాకర్, జి ప్రేమ ప్రసాద్, ధనలక్ష్మి, కిరణ్ రావు, శ్రీకాంత్, తిరుపతి, దివ్య, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు... రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు : జిల్లా ఎస్పీ



మెదక్, ( 2024 డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి : బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... తేదీ 14-12-2024 నాడు జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఇద్దరు కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు రాజీమార్గమే రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని అన్నారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ వడాలని సూచించారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయస్థానం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలకు సూచించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, చందనపల్లి, చిన్న సూరారం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన సర్వే ను తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న ఇళ్లకు వెళ్లి సర్వే బృందాలతో మాట్లాడుతూ ఇంటి యజమానుల పూర్తి వివరాలను సేకరించాల,ని అలాగే ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు పరిశీలించాలని,పేరు, చిరునామా, ప్రస్తుతం ఉన్న ఇంటి వివరాలు, ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇల్లు నిర్మించే నూతన స్థలం, వివరాలు అన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి ఆన్లైన్ అప్లికేషన్లు వివరాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ నెలాఖరులోగా సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# సినియాక్టర్ మంచు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడి సరైన విధానం కాదు

**టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు)**

**దాడిని ఖండిస్తూ టియుడబ్ల్యూజే (ఐజెయు) ఎస్పీకి వినతిపత్రం**





నాగర్ కర్నూల్ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి)టివి9 రిపోర్టర్ రంజిత్ పై దాడి చేసిన సినిమా హీరో మోహన్ బాబు మరియు వారి అనుచరుల పై చర్య తీసుకోవాలని బుధవారం నాడు టియూడబ్యూజె (ఐజెయు) నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం బయట యూనియన్ డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి, సీనియర్ నాయకులు కింది కొండ మోహన్ లు మాట్లాడుతూ హైదరాబాదులో మంగళవారం సినిమా హీరో మోహన్ బాబు, వారి అనుచరులు టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై దాడి చేయడం సరైన విధానం కాదని ఖండించారు. దాడికి పాల్పడిన సినిమా హీరో మోహన్ బాబు మరియు వారి అనుచరుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు వెంటనే తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దర్వేష్ ఖాద్రి, ఉపాధ్యక్షులు రాంప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు కొండకింది మాధవరెడ్డి, పంగిడి చెరువు వెంకటస్వామి, జర్నలిస్టులు చాపల శ్రీనివాస్, బైరెడ్డి వెంకటరెడ్డి, హకీం భరత్,పురుష రాములు, మహ్మద్ పాష తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు...

## : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్
## : ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11,(వుదయం ప్రతినిధి ),కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి చేసిన అపచారానికి నిరసనగా బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ మహిళా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ తల్లి విగ్రహంలా ఉందని శుభ సూచకంగా కుడి కాలు ముందు ఉండాల్సి ఉండగా ఈ విగ్రహానికి ఎడమ కాలు ముందు పెట్టారని సోనియా గాంధీ మెప్పు పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని మార్చారని తెలిపారు. విగ్రహాన్ని మార్చి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, మహిళా నాయకులు, యువ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి,

**మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి) జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు కదం తొక్కారు. తమకు న్యాయం చేయాలని, తమ ఉద్యోగ జీవితాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు ఆందోళన చేపట్టారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. అందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్ దగ్గర రెండవ రోజు దీక్షను కొనసాగించారు. తక్షణం రెగ్యులర్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్లకార్డులు చేతబట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ సీఆర్టీలు, సీఆర్పీలు, డీఎల్ఎంటీ, సీసీఓ, పీటీఐ, మెసెంజర్, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనకు తరలివచ్చారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన కొనసాగిస్తామని సమగ్ర శిక్ష జెఎసి జిల్లా అధ్యక్షుడు మురళి హెచ్చరించారు.

వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు జై శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రరావు, రాజిరెడ్డి, విజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, చిరంజీవులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి గణిత పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



ధర్మపురి, డిసెంబర్ 11(వుదయం విలేఖరి): తెలంగాణ గణిత ఫోరం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీల్లో మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ధర్మపురి మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థి మరికంటి త్రినేష్ మొదటి ర్యాంకు సాధించారు.

ప్రతిష్టాత్మకమైన గణిత ప్రతిభ పోటీల్లో మొదటి విడత మండల స్థాయిలో పరీక్ష ఉత్తీర్ణత కాగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పరీక్షలో మొదటి స్థానం సాధించడంతో జిల్లాలో జరిగిన కార్యక్రమంలో త్రినేష్ కు నిర్వాహకులు గోల్డ్ మెడల్ తో పాటుధ్రువీకరణపత్రంఅందజేశారుత్రినేష్ కు గోల్డ్ మెడల్ రావడంతో విద్యార్థులు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పద్మ,ఉపాధ్యా యులు,గ్రామస్తులు అభినందిం చారు.

# జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం.

**టీవైజెఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్**



నర్సంపేట వుదయం ప్రతినిధి డిసెంబర్ 11.జర్నలిస్ట్ లపై సినీ నటుడు మెహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీవైజెఎఫ్ ) వరంగల్ జిల్లా అధ్యక్షులు బి. మల్లేష్ గౌడ్ ఖండించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సినీ నటులైన మంచు మోహన్ బాబు ఇంటి దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న గొడవల నేపథ్యంలో కవరేజ్ కోసం వెళ్లిన వీడియో జర్నలిస్టు పై మైక్ లాక్కుని మోహన్ బాబు దాడి చేసి కొట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరించడం తో పాటు జర్నలిస్టు పై దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై జర్నలిస్టుల రక్షణ కోసం సుప్రీం కోర్టు పేర్కొన్న సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసిన జగిత్యాల టీఎన్జీవో నూతన కార్యవర్గం



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 ( వుదయం ):టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని పుష్పగుచ్ఛం అందంచి మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుపరచుట, పెండింగ్ డీఏలు మంజూరు మరియు పిఆర్సి అమలు వంటి అంశాలపై ఉద్యోగుల తరఫున ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, సంయుక్త కార్యదర్శులు మమత, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన..

[redacted]



...రియు ఎస్ ఎస్ టి డిస్టిక్ కో ఆర్డినేటర్ ...లు ఉన్నారు..

# అక్రమణల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి...

## : యువజన కాంగ్రెస్ నాయకుడు దొర అరుణ్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ మండలంలోని 25/1 సర్వే నంబర్లో ఉన్న 4.1 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నర్సరీ పేరుతో ఆక్రమణలు జరుగుతున్నాయని ప్రభుత్వం భూమికి సంబంధించి నకిలీ పత్రాలను తయారు చేసి హైకోర్టులో సమర్పించినట్లు తెలిసిందని ఈ అంశంపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు దొర అరుణ్ మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశారు. ఆయా ఆక్రమణలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడి, పునరుద్ధరించి ప్రజల అవసరాలకు ఉపయోగానికి అందుబాటులో ఉంచాలని కోరారు. కబ్జాలకు పాలుపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు దొర అరుణ్ డిమాండ్ చేశారు.

# మల్లంపేట్ మాస్టర్ ప్లాన్ రోడ్డు ను తక్షణమే పునరుద్ధరించాలి...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11,(వుదయం ప్రతినిధి ),బాచుపల్లి నుండి మల్లంపేట్ ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు సర్వేనెంబర్ 39, 38, 54 హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్డు లోని అక్రమణలను తొలగించి తక్షణమే రోడ్డును పునరుద్ధరించాలని హెచ్ఎండిఏ అధికారులు 13-11-2024 న నిజాంపేట్ కమిషనర్ కు 15 రోజుల్లో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చిన నిజాంపేట్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడంపై మల్లంపేట్ ప్రజలు నిజాంపేట్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసారు. రేపటి లోపు చర్యలు తీసుకోకుంటే నిజాంపేట్ కమిషనర్ కార్యాలయంను ముట్టడిస్తామని ఎంబరి ఆంజనేయులు, పిసరీ కృష్ణారెడ్డి, ఆకుల సతీష్ హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని మల్లంపేట నుండి బాచుపల్లి వరకు తక్షణమే రెవెన్యూ రోడ్డును, మాస్టర్ ప్లాన్ రోడ్ ను పునరుద్ధరించడం వల్ల ప్రతినిత్యం మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని ప్రజాప్రతినిధులు, అధికారులు కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శ్రీధర్, శ్రీకాంత్, లక్ష్మణ్, షోరూం సాయి, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన మేయర్...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెంకటేష్ పంతులుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, బట్ట మురళీ, గాలి శ్రీనివాస్ యాదవ్, గోపి, కుమార్, సురేష్, రమణ, ప్రశాంత్, రవి, రమేష్, స్థానిక డివిజన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులు అందజేసిన తాహసిల్దార్



పినపాక నియోజకవర్గం డిసెంబర్11(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో సీఎం కప్ క్రీడలు ఘనంగా నిర్వహించిన కళాశాల ఉపాధ్యాయులు, అధికారుల బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగినటువంటి సీఎం కప్ క్రీడలు నేటితో మూగిశాయిక్రీడలలోవిజేతలు నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన అధికారులుక్రీడలు ముగింపు కార్యక్రమంలో తాహసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రెడ్డి, ఎస్సై నాగ బిక్షం పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు

## బాధితునికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి / భువనగిరి : డిసెంబర్ వుదయం ప్రతినిధి : మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరిగంటి శ్రీశైలం గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరగడంతో విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ బాధితులు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మనో ధైర్యం కల్పిస్తూ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు గణేష్ గౌడ్, బాలరాజు కిరణ్ సందీప్ యాకూబ్ మల్లేష్ గోవర్ధన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి.

నిరసన దీక్షలో పాల్గొన్న కాంట్రాక్టు ఉద్యోగులు.



ఖానాపురం డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి.ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద నిర్వహి నిరసన దీక్షలో మండల ఎంఆర్పిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరూ నిరసన దీక్షలో తండా రమేష్, రావుల రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ నందు ఎంఆర్సిలో పనిచేయుచున్నటువంటి తొమ్మిది విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ లేనియెడల దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో 9 విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు





మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్ష కుండ గ్రామానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి వడ్డెర కుల సంఘానికి నిధులు విడుదలయ్యాయి అందుకు సంబంధించిన పోస్టింగ్ పత్రాలను వడ్డెర కుల సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సంఘ భవనానికి భూమి పూజ చేశారు అనంతరం వర్ష కుండ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వడ్డెర కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు సర్వే ఆకస్మికంగా తనిఖీ...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన జగిత్యాల జిల్లాలోని వివిధ 18 మండలములలో 5 మున్సిపాలిటీలలో గత సంవత్సరం ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేని వారు దరఖాస్తులు 2లక్షల 2 వేల 11 దరఖాస్తులను సర్వే బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలో ధరూర్ అర్బన్ లోని 9 23 వార్డులలో తాటిపెల్లి కథలాపూర్ మండలం సిరికొండ లోని సర్వేని తనిఖీ చేసి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా అర్హులైన వారిని గుర్తించాలని పకడ్బందీగా గ్రామపంచాయతీలో వారిగా పంచాయతీ సెక్రెటరీ లను మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ల ద్వారా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో సర్వేను పూర్తి చేసేందుకు ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు ఇల్లు కల్పించే లక్ష్యంతో సర్వే నిర్వహించారు ఈకార్యక్రమంలో హౌసింగ్ డిఇ రాజేశ్వరరావు జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ కోరుట్ల ఆర్డిఓ జివాకర్ జగిత్యాల మునిసిపల్ కమిషనర్ చిరంజీవి కోరుట్ల మునిసిపల్ కమిషనర్ తిరుపతి ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు,

### గ్రూప్ టు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి) బుధవారం హైదరాబాద్ నుండిరాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ,హాస్టల్స్/ రెసిడెన్షియల్ స్కూల్స్ సందర్శన, లపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ , తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను,అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి తెలిపినారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మాట్లాడుతూ%ఔ% ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రొజులలో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని జిల్లా కలెక్టర్లకి సూచించారు.జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అధికారులకు అవగాహన కలిగించడానికి సమావేశాలు నిర్వహించడం జరిగిందని , జూమ్ మీటింగ్ ద్వారా యాప్ కు సంబంధించిన వివరాలను అధికారులకు వివరించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 33, వేల 124, ఇండ్లకు దరఖాస్తులు వచ్చాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ను నియమించి రాబోయే 20 రోజులలో పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేస్తామని అన్నారుమండల స్థాయిలో గ్రామస్థాయిలో , మున్సిపాలిటీ స్థాయిలోనీ అధికారులు ప్రజా పాలన ద్వారా వచ్చిన అప్లికేషన్లలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి దగ్గరికి వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో వివరాలు నమోదు చేయుటకై సర్వే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు మున్సిపాలిటీ స్థాయిలో వార్డు ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఎంపీడీవోలు, ఎంపీఓ లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వివరించారు.జిల్లాలో 9731 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరవుతున్నారని తెలియజేశారు .జిల్లా వ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని వసతులు కల్పించామని, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లకు పూర్తి సహకారం అందించేందుకు వ్యవస్థలను చేశామని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునేలా ముందస్తుగా విస్తృత ప్రచారం చేశామని తెలిపారు. ప్రశ్న పత్రాలు ఓఎంఆర్ సీట్ల తరలింపు కోసం పోలీస్ అధికారులతో బందోబస్తు, ఎస్కార్ట్ సౌకర్యం కలిగించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.జిల్లాలోని గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు నోడల్ అధికారులు, అదనపు కలెక్టర్లు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. గురుకుల పాఠశాలలో అందిస్తున్న భోజనం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిసరాల పరిశుభ్రత, విద్యార్థు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించేందుకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు, గురుకులాలలో అధికారులు భోజనం చేస్తూ,రాత్రి బస కూడా చేస్తున్నట్లు, తాను కూడా గురుకులాలలో రాత్రిపూట నిద్రించినట్లు , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈఓ గోపాల్, డీఈవో రమేష్ కుమార్, డిపిఓ రామ్మోహన్రావు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలను జాగ్రత్తగా సేకరించాలి

### రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్లలో పెంచిన డైట్ చార్జీల ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రంగాలను అభినందించారుఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల దరఖాస్తులు రాగా, యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు ఈ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలి నల్లగొండ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలను జాగ్రత్తగా సేకరించాలని రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్లలో పెంచిన డైట్ చార్జీల ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రంగాలను అభినందించారు. ప్రజా పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలన్నింటిని ఈ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల దరఖాస్తులు రాగా, యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు ఈ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలు,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు. ఈనెల 15 ,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్–2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలపై మంత్రి




మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లో 40% డైట్ చార్జీల పెంపు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించేలా చూడాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులను సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి సర్వేయర్ రొజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు.14 న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు ప్రారంభించే కార్యక్రమం జరగాలని, ప్రతి విద్యా సంస్థ మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పి రాములు నాయక్, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్ ,జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహణ

చిట్యాల డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి)బీ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల స్థాయిలో సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా గ్రామస్థాయిలో నిర్వహించినటువంటి కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలలో విజేతలైన క్రీడాకారులకు నేడు జిల్లా పరిషత్ పాఠశాల పెద్దకాపర్తి నందు నిర్వహించనున్న పోటీలో పాల్గొనవలసిందిగా కోరారు మండల స్థాయి క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్ వాలీబాల్ లో పాల్గొనే క్రీడాకారులు వయస్సు 18 సంవత్సరాల లోపు ఉండవలెను అందుకని వయసు నిర్ధారణ కొరకు వారి యొక్క ఎస్ఎస్సి మెమోగాని బోనోఫైడ్ సర్టిఫికెట్ గాని తీసుకురావాల్సిందిగా ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ

షాద్నగర్, డిసెంబర్ 11(ఏ.ఎం.ఎస్): షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి పాత అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు సిసి రోడ్డుకు రూ. 12 లక్షలు దీంతో ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి పాలకవర్గం, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి సమక్షంలో బుధవారం ఈ రోడ్డు పనులను ప్రారంభించారు.

## మద్భగవద్గీత గ్రంథాలను విద్యార్థులకు అందజేత



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) గీతా జయంతి సందర్భంగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బుధవారం మద్భగవద్గీత గ్రంథాలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు అందజేశారు ప్రపంచంలోనే ఆదర్శమైన అత్యుత్తమ ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీత అని తెలిపారు ప్రతి ఇంట్లో భగవద్గీత గ్రంథం ఉండాలన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ గాంధారి శ్రీనివాస్ కాసోజి ప్రతాప్ ప్రశాంత్ బాపుగౌడ్ వీరేంధర్ వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన





మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్ ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ ఏర్పాటు చేయగా ఇట్టి హెల్త్ క్యాంపు ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అనంతరం హెల్త్ క్యాంపు డ్యూటీ మీద వచ్చిన డాక్టర్స్ తో మాట్లాడి రోగులకు మంచి వైద్యం అందించాలని జువ్వాడి నర్సింగరావు సూచించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రతిమ ఫౌండేషన్ ప్రతిమ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న దత్త జయంతి ఉత్సవాలు...



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని రెండవ శిరిడిగా పేరుగాంచిన శ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తేదీ 8 12 2024 ఆదివారం నుండి తేదీ 15 12 2024 ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర పారాయణము మహా యజ్ఞం నిర్వహించబడుతుంది ఇందులో భాగంగా బుధవారం నాలుగవ రోజు ఉదయం 9 గంటలకు నిత్య మండపారాధన పారాయణం చేయు భక్తులచే దత్తాత్రేయ స్వామి వారికి సాయినాథుని ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు అందరి ఆరోగ్యం కోసం ఆరోగ్య భాస్కరదిచేత్ అన్న శాస్త్ర ప్రకారం అరుణ సౌర హోమం సూర్య నమస్కారాల కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమంలో పారాయణం చేయు భక్తులు పట్టణ ప్రముఖులు దేవాలయ అర్చకులు ఉద్యోగులు పాల్గొన్నట్లు దేవాదాయ కార్యనిర్వహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు

## సహకార సంఘాల అభివృద్ధికి సి ఎస్ సి ల తోడ్పాటు...

కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) సహకార సంఘాల అభివృద్ధికి కామన్ సర్వీస్ సెంటర్లు ఇతోధికంగా తోడ్పాటునందిస్తున్నాయని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో కామన్ సర్వీస్ సెంటర్ల (సి.ఎస్.సి) ఏర్పాటుపై ఒక రోజు శిక్షణను ఆయన ప్రారంభించారు ఈసందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కామన్ సర్వీస్ సెంటర్లు (సి.ఎస్.సి) ఏర్పాట్లు జగిత్యాల జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా జిల్లాలోని ప్యాక్స్ కు సమకూరే ఆదాయం రాష్ట్రంలోనే అత్యధికంగా ఉందన్నారు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సేవా రంగంలో గల అవకాశాలను కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అందిపుచ్చుకోవాలన్నారు జిల్లాలో అన్ని ప్యాక్స్ ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వహణకు శిక్షణ నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని శిక్షణలు వర్క్ షాపులను నిర్వహించి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను స్వయం సిద్ధ సంఘాలుగా తీర్చి దిద్దుతామన్నారు కార్యక్రమంలో కాకతీయ సహకార శిక్షణా సంస్థ (కె.సి.టి.సి) వరంగల్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు జిల్లా సహకార అధికారి కార్యాలయం సిబ్బంది జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# గణితంలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన మహాదేవపూర్ విద్యార్థులు



మహాదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులైన కే.సడవలి మొదటి స్థానం, అభిచరణ్ ద్వితీయ స్థానం పి.సందీప్ తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులతోపాటు శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులు శ్రీలత, అనిల్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి): గణితంలో రాష్ట్రస్థాయిలో మహాదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు తెలంగాణా గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ బుధవారం భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి గణితం ప్రతిభ పరీక్షల్లో లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డి అభినదించి ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో కూడా ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు పేరు తేవాలని కోరారు. అదేక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,తిరుపతిరెడ్డి,దేవేందర్ రెడ్డి,లచ్చయ్య,సుధయ్య, సమ్మయ్య,అనిత,శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా భగవద్గీత జయంతి ఉత్సవాలు......

**–కార్యక్రమాన్ని నిర్వహించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్ర రెడ్డి అంజమ్మ దంపతులు......**



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మొదటిసారి ఉప్పల పెద్ద పోచయ్య 18 సంవత్సరాలు నిర్వహించగా, ఆయన కోరిక మేరకు రెండవసారి 18 సంవత్సరాలపాటు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులు కార్యక్రమాన్ని చేపట్టారు. 18వ, సారి నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాస్తి వాచనం, కలశ స్థాపన, దేవతా ఆహ్వానం, శ్రీ స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, గీతా హోమము పల్లకి సేవ, శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రత్యేకంగా భజనలు మంగళహారతులు ఆశీర్వచనం మహనివేదన తీర్థప్రసాద వినియోగం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలి వేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, రామన్న పంతులు పూజారి కార్యక్రమాలు జరుపగా శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది. శ్రీమద్ భగవద్గీత తో ఊరేగింపు నిర్వహించారు. భవద్గీత చుట్టూ 18 దీపాలతో పూలతో అలంకరించారు. భగవద్గీత సారాంశాన్ని రామన్న పంతులు వివరించారు. ప్రతినిత్యం కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు పఠించాలని ఆయన కోరారు. 18 సంవత్సరాల పాటు భవద్గీత నిర్వహించిన రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ దంపతులను సత్కరించారు. హోమంలో పాల్గొన్న బిరుసుదర్శన్, బల్ల దామోదర్ దంపతులకు సత్కారం చేసి కృతజ్ఞతలు చెప్పారు. వచ్చే ఏడాది నుంచి 18 సంవత్సరాలపాటు ఆలయ పక్షాన మూడవసారి గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం మండల అధ్యక్షులు నంగునూరు రాజేశ్వర్ ముగ్గురు కలిసి వచ్చే ఏడాది మొదటి శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలను సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి భువనగిరి నుండి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి: రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి: ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రాజాపేట కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను టిఆర్ఎస్ మండల పార్టీ ఖండించారు. బుధవారం వారు రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు తపాస్ పల్లి ద్వారా రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తపాస్సు పల్లి నుండి ఒక బొందుగులకు తప్ప రాజపేటలో ఏ గ్రామానికి నీళ్లు వచ్చే అవకాశం లేదని గంధ మల్ల కు పై భాగంలో ఉన్న గ్రామాలకు నీళ్లు రావడం కష్టమవుతుందని సర్వే చేపిస్తే సల్వాపూర్ దగ్గర 24 మీటర్ల ఎత్తు నీళ్లు ఎత్తిపోయాలని అది కష్టమైన పని అని గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సర్వే చేపించారని వివరించారు. ప్యాకేజ్ 15 మెయిన్ కెనాల్ కు ఒక ఓటి పెట్టించి తద్వారా 19 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటర్ కెనాల్ తవ్వించి కొండేరు చెరువు నుండి కుర్రారం చెరువు వరకు నీటిపారుదల చేయించి 12 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. సంవత్సరం గడుస్తున్న మిగిలిన కాల్వను పూర్తి చేయలేని అసమర్థ కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు . 2017 లోనే దేవాదుల నుండి తపస్పెల్లి ద్వారా బొందుగుల చెరువును ఏడుసార్లు నింపిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ధన్నారు. కొత్తగా బొందుగులకు తపస్పల్లి ద్వారా నీరు విడుదల చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ బొందుగుల గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలను వాస్తవాలు ఏంటో తెలుసుకోవాలన్నారు . కాలువల కోసం తన సొంత డబ్బులు దాదాపు 50 లక్షల రూపాయలను ఖర్చు చేశామని చెప్తున్నా ఆలేరు శాసనసభ్యులు ఎక్కడ ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని మండల పార్టీ డిమాండ్ చేసింది. సంవత్సరంలో 350 కోట్లు ఖర్చు పెట్టానని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ రాజపేట మండలంలో ఎంత ఖర్చు పెట్టారో తెలియజేయాలని డిమాండ్ చేసారు. ఆలేరును 10 సంవత్సరాల కాలం పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని మరొకసారి విమర్శిస్తే గ్రామాల్లోని టిఆర్ఎస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ఎంపీపీ గోపగని యాదగిరి గౌడ్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మండల టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము పాండు మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ భోగ హరినాథ్ మాజీ సర్పంచులు బూరుగు నర్సిరెడ్డి రామిరెడ్డి జూకంటి బాలస్వామి గుర్రం సిద్ధిరాములు కలకుంట్ల కొమరయ్య యువజన నాయకులు వరిమడ్ల బాలకృష్ణ పిట్టల వెంకటేశం తండా వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి):
జాతీయ లోక్ అదాలతో పెద్ద ఎత్తున కేసులో పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ 14వ తేదీన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని సూచించారు ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు.చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు

# మార్కెట్ యాడ్ చైర్మన్ వాసం రాణి ని సన్మానించిన నాయకపోడు సంఘం



డిసెంబర్ 11 దమ్మపేట (వుదయం ప్రతినిధి): వాసం రాణి మార్కెట్ చైర్మన్ స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర జిల్లా ఆదివాసి నాయక పోడు సేవ సంఘ నాయకులు శాలువా తో సత్కరించారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో ఆదివాసి నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, జిల్లా అధ్యక్షులు సోమిని శివశంకర ప్రసాద్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల దుర్గయ్య, అశ్వరావుపేట మండల అధ్యక్షులు నారం సీతారాం సింగ్, దమ్మపేట మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ , నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి దృష్టి కలిగి ఉండాలి

**–కంటి శిబిరంలో 31 మందికి క్యాటరక్ట్ కంటి ఆపరేషన్లు**
**–జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్**



**ఎం.వెంకట దాస్.**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారు సంయుక్తంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో బుధవారం నాడు నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరంను నాగర్ కర్నూల్ జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట్ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటికి, కంటిచూపుకు పలు ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ,ప్రతి ఒక్కరికి జీవిత కాలం పాటు కంటి దృష్టి కలిగి ఉండాలని సూచించారు. పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102 లో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరం లో రోగులకు పరీక్షలు నిర్వహిస్తూ శిబిరాన్ని ప్రారంభించారు.నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 68మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో పూర్తిగా పరిపక్వతం చెందిన కంటిపొర గల వారిని 31 మందిని గుర్తించి,క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయుటకు ప్రత్యేక అంబులెన్స్ లో ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ కు పంపించారు.ఈనెల 17న కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు,డిప్యూటీ పారామెడికల్ అధికారి ఆకుతోట మధుమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,కళ్యాణ్ కృష్ణ వివిధ ప్రాంతాలకు చెందిన రోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి స్కూల్లో సీఎం కప్ ప్రారంభించిన

**–జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు**

**– మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప**



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువు కాకుండా క్రీడల్లో కూడా తెలంగాణ బిడ్డలు రాణించి ముందుకు రావాలని సీఎం కప్పును పెట్టడం జరిగింది. కావున విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి అలంపూర్ స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వెళ్లి ముఖ్యమంత్రి చేతుల మీదగా కప్పున అందుకోవాలని అన్నారు. అలంపూర్ పేరును రాష్ట్ర మొత్తం వినపడేలాగా పేరు నిలబెట్టాలని క్రీడాకారులకు గ్రంథాలయాల చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, అలంపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవరపోగు నరసింహ, ఉండవల్లి మండల అధ్యక్షులు కురవగోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు డేరన్, రాముడు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి):
గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు, అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపర్ వైజర్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. మన జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్షా కేంద్రాల్లో 4423 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 6 గంటలకు పరీక్షా కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

17 పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. 17 మంది చీఫ్ సూపర్ వైజర్లు, 37 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్ వైజర్ తో పాటు 17 మంది అబ్సర్వర్లను నియమించామని తెలిపారు. ఐదు రూట్లుగా విభజించి 5 మంది రూటు అధికారులను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ అత్యంత భద్రత మధ్య పోలీస్ ఎస్కార్ట్ తో క్లోస్డ్ వాహనాలలో తరలించాలని తెలిపారు. 10 మంది దివ్యాన్గ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన అభ్యర్థులను స్క్రైబ్స్ గా నియమించనున్నట్లు తెలిపారు. దివ్యాన్గులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనపు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో రెండు రోజులు పరీక్ష జరుగుతుందని ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసేస్తారని అన్నారు. అభ్యర్థులను నిశిత పరీక్ష తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మహిళల తనిఖీ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించాలని తెలిపారు. జిరాక్స్ కేంద్రాలు మూసివేపించాలని స్పష్టం చేశారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డు లేకపోతే అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్ర చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం ను ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్నింగ్ బెల్ కొట్టాలని సూచించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్,కో ఆర్డినేటర్ వెంకన్న, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# తుళ్లూరి బ్రహ్మయ్య సమక్షంలో ఐఎన్టీయూసీలో చేరారు



డిసెంబర్:11/12/2024 వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలోని ప్రముఖ పేపర్ పరిశ్రమ 'ఐటీసీ – పి.ఎస్.పి.డి'లో తాజాగా గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి అందరికీ తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియ, షెడ్యూల్ లో భాగంగా మంగళవారం నాడు జరిగిన సమావేశంలో అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు తో సమావేశం ఏర్పాటు చేసిన డిసిఎల్ విజయభాస్కర్ రెడ్డి తదుపరి సమావేశం ఈనెల 21న మరలా అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులు సమావేశనికి రావలసిందిగా వారు కోరారు. ఇది ఇలా ఉండగా 13వ వేతనం ఒప్పందంలో భాగస్వాములైనటువంటి కొందరు కార్మిక సోదరులు వారి యూనియన్ కి రాజీనామా చేసి ఐ ఎన్ టి యు సి లో చేరారు ఖమ్మంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంప్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి పినపాక నియోజకవర్గం నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య సమక్షంలో ఐఎన్టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి. తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని ఒక మంచి వేతనం ఒప్పందం జరగాలంటే ఐ ఎన్ టి యు సి పక్షాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ పరంగా మేము ఎప్పుడూ అండగా ఉంటామని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉంటాయన్నారు

# మాంటిస్సోరి స్కూలులో ఘనంగా గీతా జయంతి కార్యక్రమం...



యాదాద్రి భువనగిరి/రాజాపేట, డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి : రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో బుధవారం గీతా జయంతి కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ దశరథ కౌసల్య దంపతుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఇప్పకాయల లలితాదేవి, ఉపాధ్యాయ బృందమీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా భగవద్గీత ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆధ్యాత్మిక చింతనగల ఉప్పల రమేష్ పాల్గొన్నారు. మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ దశరథ మాట్లాడుతూ నేటి సమాజంలో జరిగే పరిణామాలను గుర్తించి పిల్లలు తల్లిదండ్రులను పెద్దలను ఏ విధంగా గౌరవించి ఉపాధ్యాయులకు ఏ విధంగా ప్రత్యేక గుర్తింపు తేవాలో చెప్పారు. పిల్లల లక్ష్యసాధనకు గీత సారాంశం ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా గీత శ్లోకాలు, సారాంశం నటించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లలితాదేవి, సిద్ధులు, నగేష్, విజయలక్ష్మి, బిబిన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అతిథి ఉప్పల రమేష్ కు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**–సిసి రోడ్డు నిర్మాణం పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేతలు**



కల్వకుర్తి డిసెంబర్ 11 (వుద యం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు పట్టణంలోని 12వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపు పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పరిశీలించారు. పనులు నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, దాస్య తదితరులు ఉన్నారు

# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు




డిసెంబర్ 11 భూపాలపల్లి వుదయం ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య కుమారుడు - రేణుక వివాహానికి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఆడెపు సంపత్, జిల్లా నాయకులు దొంతుల శ్రీను,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్ ,మద్దెల కుమార్,దాసరి కుమార్,యువజన నాయకులు అజయ్, ప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మోహన్ బాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-నడిగడ్డ జర్నలిస్ట్ సేవాసమితి అధ్యక్షుడు టి. వీరన్న**



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): మంగళవారం సినీనటుడు మోహన్ బాబు ఇంటి వద్ద వీడియో జర్నలిస్టులు, రిపోర్టర్ల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నడిగడ్డ జర్నలిస్ట్ సేవాసమితి అధ్యక్షులు టి.వీరన్న తెలిపారు. బుధవారం నడిగడ్డ జర్నలిస్ట్ సేవాసమితి అధ్యక్షుడు టి. వీరన్న ఆధ్వర్యంలో సమితి సభ్యులు మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన సినీనటుడు మోహన్ బాబు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అయిజ ఎస్ఐ. విజయ్ భాస్కర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా అధ్యక్షులు టి.వీరన్న మాట్లాడుతూ సమాజం లో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ సినీ నటుడు మోహన్ బాబు మితిమీరి ప్రవర్తిస్తున్నారని అన్నారు. మోహన్ బాబు ఇంటి దగ్గర న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడి చేయడం మీకున్న అహంకారానికి, మీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. మీడియా ప్రతినిధులపై దాడి చేయడం మీకు సిగ్గు ఉండాలని, అసలు మీ కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వకపోతే మేము మీ ఇంటి వద్దకు ఎందుకు వస్తామని ఆలోచించాలన్నారు. జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, సినీ నటుడు మోహన్ బాబు వెంటనే జర్నలిస్టుల కు బహిరంగ క్షమాపణ చెప్పాలనారు. పోలీసుల సమక్షంలో మీడియాపై దాడి జరగడం జర్నలిస్టుల భద్రతకు భరోసా లేదని మరోసారి రుజువు అయిందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అయన అన్నారు.

ఈ కార్యక్రమంలో బి.కె.సురేష్, ఎల్. తులసిరామ్, రమేష్ బాబు, అమరేష్,సతీష్ కుమార్, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఎరగని ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

**- యల్లమందలో నూతనంగా హెచ్ పి గ్యాస్ గోడౌన్ ప్రారంభం.**
**- ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు,కార్యకర్తలు.**



యర్రావారిపాలెం, డిసెంబరు11 (వుదయం ప్రతినిధి): చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి అన్న ప్రధానికి అర్థం తెలియకుండా పాలన కొనసాగింది. అయితే పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలుపొందిన 6 నెలలలోనే నియోజకవర్గ మారుమూల ప్రాంతాలలో కూడా అభివృద్ధిని చేసి చూపుతున్నారు. అందుకు ఉదాహరణ యర్రావారిపాలెం మండలం యలమంద పంచాయతీ సాయిబులపల్లి వద్ద ప్రజలకు గ్యాస్ గోడౌన్ ను అందుబాటులోకి తెచ్చారు. మాజీ జెడ్పిటిసి బొమ్మల కుమారస్వామి నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి గ్యాస్ గోడౌన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి,పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా బాబు రెడ్డి కి మహిళలు కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యేలు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గ్యాస్ గోడౌన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మాజీ జడ్పిటిసి బొమ్మల కుమారస్వామిని,బొమ్మల జగదీష్ ను అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిలో గీతా జయంతి వేడుకలు...



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీసరస్వతీ శిశు మందిర్ లో గీతా జయంతి వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగు పండితులు ప్రముఖ విద్యావేత్త కవి బట్టు హరికృష్ణ విశ్రాంత కమిషనర్ కుమారస్వామి లు హాజరయ్యారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బట్టు హరికృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గీత జయంతి యొక్క విశిష్టతను ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు భగవద్గీత పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీకృష్ణుడు అర్జునునికి హితోపదేశం ఏ విధంగా చేశారు కర్మానుసారం బందుపరివార బంధాలను కర్మలో భాగంగా ఏ విధంగా ముందుకు వెళ్లాలి ధర్మానికి అధర్మానికి ఉన్న తేడాను వివరించారు విద్యార్థులకు భగవద్గీత పైన మక్కువ ఏర్పడేలా కచ్చితంగా శ్లోకాలు నేర్చుకోవడం చేయవలసి ఉంటుందని శ్లోకాలు నేర్చుకోవడం వలన భవిష్యత్తులో అన్ని భాషల పైన పట్టును సంపాదించి అనర్గళంగా మాట్లాడే శక్తిని పొందవచ్చని తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ ప్రబంధ కారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ పాఠశాల కోశాధికారి కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు...

**-16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి**



కోరుట్ల డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి) అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు బుధవారం వార్డులో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రారంభించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుదారుల ఇండ్లలోకి వెళ్లి సర్వే చేసి ప్రస్తుతం స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు తర్వాత స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతామన్నారు నియోజకవర్గంలో ప్రతి నిరుపేదకు ఇల్లు ఇప్పించేందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషి చేస్తున్నారన్నారు ఈకార్యక్రమంలో వార్డు ప్రత్యేక అధికారి జగదీశ్వర్ బలిజ శివప్రసాద్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణం అల్లమయ్య గుట్టపై బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆలయ నిర్వాహకుల ు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి తో పాటు కార్యవర్గ సభ్యులు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ లో ప్రెస్ క్లబ్ ప్రారంభం...



మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్-143) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ప్రెస్ క్లబ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ బుధవారం ప్రారంభించారు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్-143) మల్లాపూర్ మండలం సభ్యత్వ నమోదు పూర్తి కాగా నూతన అధ్యక్షులు ముత్యాల రమేష్ ఉపాధ్యక్షులు ఉడుగుల గంగాధర్ ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు కార్యదర్శి మోర సతీష్ క్యాషియర్ పెంబి మహేష్ జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయులు రుద్ర రాంప్రసాద్ గౌరవాధ్యక్షులు సుతారి కృష్ణమాచారి తదితరులు ఎన్నికయ్యారు ఈకార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కల్వకోట చంద్ర ప్రకాష్ గోడికె రాజు జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్ సభ్యులు తోకల ప్రవీణ్ కుమార్ తోకల రాజకుమార్ ఆదరి రాజేందర్ కొత్తపల్లి నరేందర్ ఆకుతోట నర్సయ్య దామెర శేఖర్ తదితరులు పాల్గొన్నారు


# జులేకల్ గ్రామంలో భగవద్గీత జయంతి వేడుకలు



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): వడ్డేపల్లి మండలం జులేకల్ గ్రామంలో భగవద్గీత జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భారతదేశము, ప్రపంచవ్యాప్తంగా హిందూ పంచాంగం ప్రకారం మార్గశిర శుద్ధ ఏకాదశి రోజు జరుపుకుంటారని, గీత సాక్షాత్తు కృష్ణ భగవానుని చేత పలుకబడినదని, ఏ సందేహానికి తావు లేకుండా భగవద్గీత పరమ ప్రామాణికమైన మానవజాతికి దివ్య మార్గాన్ని చూపే పవిత్ర గ్రంథమని గ్రామ యువత గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, గోపాల్, ఆంజనేయులు గౌడ్, అంజి, దామోదర్, వెంకటేష్ యాదవ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవం లో పాల్గొన్న

**-సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు**



అలంపూర్ డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో స్వయంభు శ్రీ కట్టకింద తిమ్మప్ప స్వామి దేవాలయం నందు ఉత్తనూరు గ్రామ బోయ శ్రీనివాసులు కూతురు పరిణిత వివాహం విజయ్ ల వివాహ మహోత్సవం కు ముఖ్య అతిథిగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌరోజి క్యాంపు మాజీ సర్పంచ్ భద్రయ్య, బిఆర్ ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బిజెపి బూత్ కమిటీల నియామకం...

**-13 15వ వార్డులలో బిజెపి నూతన బూత్ కమిటీల ఏర్పాటు...**



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక భీముని దుబ్బలో శక్తి కేంద్ర ఇంచార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ ఆధ్వర్యంలో 13వ వార్డు 15వ వార్డు ఒకటవ వార్డులలో 143 144 145 146 బూతులలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి బూతులకు సుధా వేణి కీర్తన గడ్డం రాజశేఖర్ అందరికీ రమేష్ లను అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్షులు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం బావి తరాల భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ మీ బలపరచడానికి బిజెపి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్ని వర్గాలు సుఖశాంతులతో జీవిస్తున్నారని అందుకే ఢిల్లీలోనే కాదు గల్లీలో కూడా భారతీయ జనతా పార్టీని గెలిపించాలని దానికి బూతు స్థాయిలో కమిటీలు పటిష్టంగా ఉండాలని కోరారు ఇట్టి నియామకం కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు విచ్చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్ ఇల్లందుల కీర్తి కుమార్ పోతుగంటి లవ కుమార్ చింతకింది రాజేశం మద్దుల హరీష్ పోతుగంటి రవి కంటాల శివ గట్ల నిఖిల్ సాయి పోతుగంటి శ్రావణ్ కుమార్ భరత్ నవదీప్ మనీ వర్షిత్ హర్షిత్ బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా బూతుల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు




కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయ్యప్ప గుట్టపై గల అయ్యప్ప జ్ఞాన సరస్వతి శనైశ్చర దేవాలయంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు కు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి ప్రసాదాన్ని అందించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి తో పాటు కార్యవర్గ సభ్యులు అయ్యప్ప దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

# మీడియాపై సినీనటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తున్నాం...

**-టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్**
**-టియుడబ్ల్యూజె జగిత్యాల జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ**




మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) సినీనటుడు మోహన్ బాబు ఇంట్లో జరుగుతున్న వివాదాలను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు టివి 9 రిపోర్టర్ రంజిత్ మరో జర్నలిస్టు సూర్యం పై మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది తన కుటుంబంలో తెలెత్తిన వివాదాన్ని పరిష్కరించుకోవడం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నేపథ్యంలో వార్త కవరేజ్ కు వెళ్లిన జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం సమంజసం కాదన్నారు తన ప్రతాపాన్ని మీడియాపై చూపడం దారుణమన్నారు జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ డిమాండ్ చేశారు లేని పక్షంలో యూనియన్ తరపున ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దాకా పోరాడుతామని హెచ్చరించారు ఈసమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (హెచ్- 143) మల్లాపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రమేష్ ఉపాధ్యక్షులు ఉడుగుల గంగాధర్ ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు కార్యదర్శి మోర సతీష్ క్యాషియర్ పెంబి మహేష్ జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయులు రుద్ర రాంప్రసాద్ గౌరవాధ్యక్షులు సుతారి కృష్ణమాచారి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ కల్వకోట చంద్రప్రకాష్ గోడికె రాజు జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్ సభ్యులు తోకల ప్రవీణ్ కుమార్ తోకల రాజకుమార్ ఆదరి రాజేందర్ కొత్తపల్లి నరేందర్ ఆకుతోట నర్సయ్య దామెర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రబీ పంట నమోదు మరియు పంట భీమా పై అవగాహన




యర్రావారిపాలెం, డిసెంబరు11 (వుదయం ప్రతినిధి): కోటకడపల్లి, కూరపార్థివరిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఖాదర్ బాషా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల ఇన్సూరెన్స్ (ప్రధాన మంత్రి ఫసల్ భీమ యోజన) పథకం గురించి వివరించారు, వరి కి ఇన్సూరెన్స్ కోసం ఒక ఎకరాకు ప్రిమియం 630 రూపాయలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 31 లోగా, వేరుశనగ కి ప్రిమియం 450 రూపాయలు చెల్లించాలి చివరి తేది డిసెంబర్ 15 లోగా మరియు (ఆర్ డబ్ల్యు బి సి ఐ ఎస్) క్రింద మామిడి పంటను క్రాప ఇన్సూరెన్స్ కొరకు రూ1750/- ఒక ఎకరాకు ప్రీమియం చేలించి చివరి తేది డిసెంబర్ 15 లోగా సిఎస్సి సెంటర్ లో క్రాప్ ఇన్సూరెన్స్ రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేసారు. వేరుశెనగ, మామిడి తోటలను పరిశీలించి గ్రామసభలు నిర్వహించి పంటలలో పాటించవలసిన మెలకువలు వివరించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారి శాఖలలో అమలవుతున్న పథకాలు వివరించారు. వ్యవసాయ అధికారి జి. ఖాదర్ బాషా మాట్లాడుతూ ఈ రబీ సీసన్ పంట నమోదు, మట్టి నమూన సేకరణ, వివిధ పంటలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాణ్యం, పురుగులు, తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. వెటర్నరీ డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ డి వర్మింగ్, సిల్లాగ్ ఫీడ్, మేత జొన్న, మొక్కజొన్న విత్తనాలు, వివిధ రోగాల టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు , రైతు సేవాకేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మొదలగురు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన పిట్లం ఏఎంసీ చైర్మన్



నిజాంసాగర్, డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని జవహర్ లాల్ నవోదయ విద్యాలయంలో బుధవారం మండల స్థాయి సీఎం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల కార్యక్రమానికి పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతూపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని క్రీడల వలన మానసిక విల్లాసంతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడల్లో బాగా రాణించి గ్రామస్థాయి నుండి మండల డివిజన్ జిల్లా రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. వీర పోటీల్లో గెలుపొందిన వారికి ఏఎంసీ చైర్మన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సీఎం కప్పు మండల కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నిజాంసాగర్ ఎస్సై శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**-జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరి బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని తెలుసుకొని మాత హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు వరుస సంఘటనలు జరుగుతున్నా కూడా ప్రభుత్వ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు కనీసం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనంగా మారిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలను సందర్శించి ఇలాంటి ఘటనలు పునరావృత కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు కేసీఆర్ పేద ప్రజల కోసం మాతా శిశు ఆస్పిటల్ కడితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం చెల్లిన బంధువులు వాడుతూ పేద ప్రజలను మరింత అనారోగ్యం పాలయ్యేలా చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తో పాటు మాజీ ఏఎంసీ చైర్ పర్సన్ శీలం ప్రియాంక ప్రవీణ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ నాయకులు సాగి సత్యం చింతగంగాధర్ రిజ్వాన్ ప్రణయ్, భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక మార్పు ప్రజల్లో చైతన్యం

**-సేవా భూషణ్ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ స్విమ్మర్ రాజు**



ఖానాపురం డిసెంబర్ 11 వుదయం ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,ఒరిస్సా రాష్ట్రాలలోని సామాజిక మార్పు కోసం ప్రజలను చైతన్య పరుస్తూ మూఢనమ్మకాలు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం చేస్తు ప్రజలకు వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ పలు సేవలను గుర్తించి సేవా భూషణ్ అవార్డును మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, పోలీస్ కానిస్టేబుల్ స్విమ్మర్ కన్నె రాజు సేవా భూషణ్ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సేవా భూషణ్ అవార్డు అందుకున్న కానిస్టేబుల్ సిమ్మర్ అవార్డు గ్రహీత మాట్లాడుతూ నేను నా బృందం ప్రజలకు చేసిన అనేక రకాలైన సేవలను గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడ డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో సేవా భూషణ్ అవార్డును ముఖ్య అతిథులు డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ కాకినాడ జడ్జి రఘుపతి వసంత కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కాకినాడ విష్ణు రఘువీర్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ (ప్రెసిడెంట్) బొడ్డపాటి దాసు, కర్రి భామిరెడ్డి, స్వామినాయుడు, తబిత రత్నకుమారి, సత్యనారాయణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు అవార్డు గ్రహీత తెలిపారు. ఈ అవార్డ్ రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నట్లు తెలుపుతూ, నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ, బ్లడ్ డొనేట్ చేసే రక్త దాతలకు, నా గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్...

**-యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి...**
**-3200 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు...**
**-ఉద్యోగాలకు ఎంపికైన 1107 యువతకు నియామక పత్రాలు అందజేత...**
**-జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



కోరుట్ల డిసెంబర్ 11 (వుదయం ప్రతినిధి) వృత్తి నైపుణ్యం (స్కిల్ డెవలప్మెంట్) పెంచుకుని స్వయం ఉపాధి వైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిచామని జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రీజ్ ఐ టి గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఏఆర్ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్ మేళాకు ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న 3200 మంది యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా 58 వివిధ కంపెనీలకు చెందిన హెచ్ఆర్లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 1107 మందికి నియామక పత్రాలను అందించారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ ఏది లేదన్నారు యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు చదువు అనేది ఉద్యోగానికి పేదరికం అడ్డురాదని పేర్కొన్నారు అత్యున్నత స్థాయిలో ఉన్న ఎంతో మంది వ్యక్తులు పేదరికాన్ని జయించిన వారే అన్నారు మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమన్నారు జీతం ఎంత వస్తుంది అనే అంశం పైన డిసిషన్ ఉండకూడదని మనకు నచ్చినా వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో మాత్రమే ఎంపిక చేసుకోవాలన్నారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారని ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని తెలిపారు నిరుద్యోగ యువత గల్ఫ్ దేశాలకు వెళ్లాలి అనుకున్నప్పుడు సంబంధిత ఏజెంట్ ద్వారా ఆ యొక్క ఉద్యోగం గురించి చి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాతనే ఆ యొక్క ఏజెంటుకు డబ్బులు ఇవ్వాలని ఆ యొక్క ఏజెంటు ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన వ్యక్తి అవునా కాదా అని తెలుసుకోవాలన్నారు ఈ యొక్క జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన డిఎస్పీలు ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైను ఎస్పీ అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు డిఎస్పీ లు రఘుచందర్ సిఐ లు రాంనర్సింహారెడ్డి వేణుగోపాల్ రవి కృష్ణారెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ రామకృష్ణ వేణు ఎస్ఐలు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రొసీడింగ్ పత్రాలు అందజేత...



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం ఆత్మ నగర్ గ్రామానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి వంజరి కుల సంఘానికి విడుదలైన ప్రొసీడింగ్ పత్రాలను కుల సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి ముదిరాజ్ కుల సంఘానికి విడుదలైన ప్రెసిడెంట్ పత్రాలను ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వంజరి కుల సంఘ సభ్యులు ముదిరాజు కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సుజిత్ రావు గోవర్ధన్



మేట్ పల్లి డిసెంబర్ 11 (వుదయం విలేఖరి) వేములకుర్తి గ్రామానికి చెందిన అంకతి భరత్ కుమార్ సోదరుడి కుమారుడు వివాహం జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎల్ గార్డెన్ లో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూనకు వర్ధన్ నాయకులు బండారి మారుతి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం



కొత్తగూడ డిసెంబర్ 11(వుదయం ప్రతినిధి ): ఉమ్మడి కొత్తగూడ మండలం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు శరవేగంగా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తులను వడపోసిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా లోని కొత్తగూడ ,గంగారం మండలాల్లో బుధవారం నుండి ప్రత్యేక పాలన అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోంది.

# గడ్డం కేశవమూర్తిని అభినందించిన వన్నాల!



హనుమకొండ, డిసెంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : అనేక అవార్డుల గ్రహీత,రాష్ట్ర స్థాయి ఉత్తమ జర్నలిస్ట అవార్డు గ్రహీత,వరంగల్ వాయిస్ డిజిటల్ పేపర్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి-సంధ్యారాణి దంపతులను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు సోషల్ జస్టిస్ సంస్థ భారత్ సేవా రత్న అవార్డు 2024 మంగళవారం ప్రదానం చేసారు. న్యూ రాయల్ కన్వెన్షన్ లో వైభవంగా జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ వన్నాల వెంకటరమణ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేమల సదానందం నేతలు అత్యుత్తమ అవార్డు అందుకున్న గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణి దంపతులను పుష్పగుచ్ఛం అందజేసి,శాలువ కప్పి అభినందించారు.గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణి భవిష్యత్తులో మరెన్నో అద్భుతమైన అవార్డులు అందుకోవాలని డాక్టర్ వన్నాల వెంకటరమణ,వేముల సదానందం నేతలు ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే చిత్రపారనికి పాలాభిషేకం

**-వ్యాపార సంఘం ఆధ్వర్యంలో..**



(వుదయంప్రతినిది)కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ కేంద్రియ విద్యాలయం కోసం కృషి చేసిన జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మి కాంత రావు వ్యాపారస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ చిత్ర పారనికి పాలాభిషేకం చేశారు ఇటి కార్యక్రమం లో వ్యాపారస్తులు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల మధ్య గొడవ..

**-మనస్థాపంతో భర్త మృతి**



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 11, (వుదయం ప్రతినిధి): భార్య భర్తల మధ్య గొడవతో మనస్థాపం చెంది భర్త ఉరి వేసుకుని మరణించిన సంఘటన శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల గ్రామంలో చోటు చేసుకుంది. శాలిగౌరారం ఎస్సై డి సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రోజు రాత్రి దాదాపు11 గంటల సమయంలో వల్లాల గ్రామానికి చెందిన మాదగోని ప్రశాంత్ (30) తన వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి నాలుగు సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణానికి చెందిన శివలీలతో వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల పాప కలదు.తరచూ భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతోమృతుని భార్య తన పుట్టింటికి వెల్లగా అక్కడ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతి పెట్టారు. ఆ పంచాయతీలో భార్య, అత్త, బావమర్ది తిట్టడంతో మనస్తాపం చెందిన ప్రశాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి యాదయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

# ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ఘన సన్మానం

నిజాంసాగర్, అక్టోబర్ 11 (వుదయం ప్రతినిధి): గత రెండు రోజుల క్రితం జరిగిన కామారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ లో మంచి ఆరోగ్యం కోసం మంచి ఆహారం విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో బహుమతి పొందిన మహమ్మద్ నగర్ మండలంలోని సింగీతం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు టి. లోకేష్, బి. అక్షయ్ కుమార్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ బుధవారం అభినందించారు మహమ్మద్ నగర్ మండల స్థాయిలో జీవ శాస్త్ర ప్రతిభ పారవ పరీక్షలో ద్వితీయ స్థానంలో బహుమతి పొందిన సింగీతం ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. నిహారిక ను వీరికి మార్గ దర్శకులుగా వ్యవహరించిన గైడ్ టీచర్స్ సి. హెచ్. మారుతి, బి . శ్రీనివాస్ లను వారు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గీత జయంతి మహోత్సవంలో ఇప్ప ఉమారాణికి ఘన సన్మానం



డిసెంబర్ 11, వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి: బుధవారం శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో గీత జయంతి మహోత్సవ కార్యక్రమం నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ గీత ఫౌండేషన్ %ఐ% శ్రీత్యాగరాయ గాన సభ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథులుగా తేజావత్ రాందాస్ నాయక్ వనపర్తి అడిషనల్ ఎస్పీ,శ్రీ దైవజ్ఞ శర్మ సరస్వతి ఉపాసకులు, గంటా మనోహర్ రెడ్డి విశిష్ట అతిథులుగా శ్రీరాచాల యుగంధర్ గౌడు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యోగేష్ ప్రభు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కారులు, యోషం దామోదరరావు రిక్లయింబింగ్ తెలంగాణ హెరిటేజ్,డా.ఆర్ చంద్ర ప్రకాష్ రెడ్డి. గోల్కొండ సాహితీ కళా సమితి అధ్యక్షులు, సరోజినీ దేవి, శ్రీ మహేందర్ కుమార్, శ్రీ రాజగోపాల్ ఆచారి, పివిపి అంజనీ కుమారి, డా రాదా కుసుమ మొదలగు ప్రముఖులు పాల్గొన్నా ఈ కార్యక్రమంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కొండపాకమండల పరిధిలోని మర్పడగ జిల్లా పరిషత్ హై స్కూల్లో తెలుగు పండితురాలుగా పని చేస్తున్న ఇప్ప ఉమారాణి చేసిన కవిత గానాన్ని విన్న సభికులందరుమెచ్చుకున్నారు . ఈ సందర్భంగా ఉమారాణికి ఘనంగా శాలువాతో సన్మానించి ప్రశంషలు కురిపించారు సభలో పాల్గొన్న ప్రముఖులు

# గడ్డం కేశవమూర్తిని అభినందించిన వన్నాల!



హనుమకొండ, డిసెంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : అనేక అవార్డుల గ్రహీత,రాష్ట్ర స్థాయి ఉత్తమ జర్నలిస్ట అవార్డు గ్రహీత,వరంగల్ వాయిస్ డిజిటల్ పేపర్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి-సంధ్యారాణి దంపతులను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు సోషల్ జస్టిస్ సంస్థ భారత్ సేవా రత్న అవార్డు 2024 మంగళవారం ప్రదానం చేసారు. న్యూ రాయల్ కన్వెన్షన్ లో వైభవంగా జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సభ్యత్వ నమోదు కార్యక్రమం వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ వన్నాల వెంకటరమణ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేమల సదానందం నేతలు. అత్యుత్తమ అవార్డు అందుకున్న గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణి దంపతులను పుష్పగుచ్ఛం అందజేసి,శాలువ కప్పి అభినందించారు.గడ్డం కేశవమూర్తి-సంధ్యారాణి భవిష్యత్తులో మరెన్నో అద్భుతమైన అవార్డులు అందుకోవాలని డాక్టర్ వన్నాల వెంకటరమణ,వేముల సదానందం నేతలు ఆకాంక్షించారు.

# అంగరంగా వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ



యాదాద్రి భువనగిరి/ తుర్కపల్లి : డిసెంబర్ 11 ( వుదయం ప్రతినిధి) : మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవాన్ని అంగరంగా వైబావోపేతంగా నిర్వాహంచారు.ముల్కలపల్లి గ్రామానికి చెందిన రాసాల ఐలేష్ యాదవ్ కన్నె స్వామి స్వగృహంలో రాము గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా జరిపారు.ఈ మహాపడి పూజ మహోత్సవానికి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ,భక్తి గీతాలు,భజన పాటలను ఆలపించారు.అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదలను స్వీకరించారు.ఈ పూజ కార్యక్రమంలో హన్మాంతరావు గురుస్వామి,దేవరుప్పాల మల్లేష్ గురుస్వామి,పత్తిపాటి ఆనంద్ కుమార్ ,నవీన్,కట్కూరి రాజు గౌడ్,పుట్ట ఆంజనేయులు,పాముల బాలకృష్ణ గౌడ్,పల్లె నరేష్ గౌడ్, వంగల ఉదయ్ గౌడ్,వేముల మల్లేష్ గౌడ్,రవి,బండారి కనకరాజు,శాగర్ల పరమేష్ యాదవ్ ,లింగాల నరసింహా,ఆదిమూలం రాజేష్,కొండపాక నర్సింహా,తునికి టీంకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.